నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

శాలిబండ: విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఫలక్‌నుమా సీబీడీ ఏడీఈ ఓ ప్రకటనలో తెలిపారు. పోలీసు క్వార్టర్స్, వట్టిపల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు. గుంతల్‌షా దర్గా, ఎంసీహెచ్ కాలనీ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. అలాగే జహనుమా ఫీడర్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30 నుంచి 3.30 గంటల వరకు. ప్రెసిడెన్సీ స్కూల్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు. అలియాబాద్ వాటర్ వర్క్స్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సాయంత్రం 4 నుంచి 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ప్రత్యేక పూజలు



చార్మినార్: బోనాలు ఉత్సవాలు పురస్కరించుకొని అఖిల భారత గో సేవా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బాలకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం మీరాలంమండి మహంకాళేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని సందర్శించిన ఆయనకు ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ..బోనాల ఉత్సవాలు పాతబస్తీలో ప్రముఖంగా జరుగుతాయన్నారు. భక్తులకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నారన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



సుల్తాన్‌బజార్: కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాంబాగ్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ ఆధ్వర్యంలో శుక్రవారం గౌలిగూడలోని ఝాన్సీ హైస్కూల్‌లో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..బండి సంజయ్ లాంటి నాయకుడు ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు. ఆయన నాయకత్వంలో ఎంతో మంది స్ఫూర్తి పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, అమర్‌సింగ్, రాజు, అనిల్, శివకుమార్ పాల్గొన్నారు.

నానల్‌నగర్‌లో అసదుద్దీన్ ఒవైసీ పర్యటన

గోల్కొండ: మజ్లిస్ సెక్యులర్ పార్టీ అయినందువల్లే ప్రజలు ఆ పార్టీని ఆదరిస్తున్నారని హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. శుక్రవారం ఆయన నానల్‌నగర్ డివిజన్ టోలిచౌకీ, హకీంపేట్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా ప్రాంతాల్లోని స్థానికులను కలుసుకున్నారు. దశాబ్దాల నుంచి పార్టీ ప్రజల మధ్య ఉంటూ వస్తుందన్నారు. ముఖ్యంగా దళితుల కోసం తాము ఎన్నో ఏళ్లుగా కృషి చేస్తున్నామన్నారు. అనంతరం ఆయన హకీంపేట్‌లోని మహ్మదీయ మసీదులో శుక్రవారం ప్రార్థనలు చేశారు.

గోషామహల్ ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్



అబిడ్స్: గోషామహల్ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్ జోయల్ డేవిస్ ఆదేశాల మేరకు గోషామహల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సైదులు, శోభన్‌బాబుల ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. బేగంబజార్, గోషామహల్, చుడిబజార్, ఎంజే బ్రిడ్జ్, ఛత్రి, ఫీల్‌ఖానా ప్రాంతాల్లో పాఠశాల వద్ద ఆటో డ్రైవర్లు, పిల్లల వాహనాల డ్రైవర్లకు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేశారు. అదే విధంగా రాంగ్‌రూట్‌లో వచ్చేవారికి అవగాహన కల్పించి ఛలాన్లు వేశారు. అక్రమంగా పార్కింగ్, వాహనాల అక్రమ రాకపోకలపై వాహనదారులకు అవగాహన చేపట్టారు.

గుల్జార్‌హౌజ్ అగ్నిప్రమాద ఘటన.. రూ.85 లక్షల ఎక్స్‌గ్రేషియా

చార్మినార్: గుల్జార్ హౌజ్ అగ్నిప్రమాద మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.85 లక్షల నష్టపరిహారం (ఎక్స్‌గ్రేషియా) మంజూరు చేసింది. మానవతా దృక్పథంతో మృతుల కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి లోకేష్ కుమార్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. మే 18న గుల్జార్‌హౌజ్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై అప్పటి కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. కలెక్టర్ నివేదిక ఆధారంగా ఆ రోజు మృతి చెందిన 17 మంది కుటుంబసభ్యులకు సంబంధించిన వారికి సీఎంఆర్ఎఫ్ కింద రూ.85 లక్షలు మంజూరు చేసింది. జిల్లా కలెక్టర్ పేరుతో ఈ చెక్కును విడుదల చేసినట్లు లోకేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు.

పాతబస్తీలో బోనాల ఉత్సవాలు షురూ..

- భక్తిశ్రద్ధలతో గణపతి హోమం, కలశ స్థాపన పూజలు
- అమ్మవారికి సామూహిక కుంకుమార్చన
- సింహవాహిని అమ్మవారికి తొలి బోనం సమర్పణ

చాంద్రాయణగుట్ట: లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి 117వ బోనాల జాతర ఉత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఎ.మాణిక్ ప్రభుగౌడ్ అమ్మవారికి తొలిబోనం సమర్పించారు. కుటుంబసభ్యులతో కలిసి డప్పుచప్పుళ్ల వాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకొని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ తరఫున ఆయనను ఘనంగా సన్మానించారు.



అమ్మవారికి తొలిబోనం తీసుకొస్తున్న మాణిక్ ప్రభు గౌడ్ కుటుంబ సభ్యులు



పూజల్లో ఉప్పుగూడ మహంకాళి ఆలయ కమిటీ ప్రతినిధులు



సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

ఉప్పుగూడ మహంకాళి ఆలయంలో..

ఉప్పుగూడ మహంకాళి ఆలయంలో 76వ వార్షిక బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదాంత రాజనర్సింహాచార్యులు ఉదయం 5 గంటలకు సుప్రభాతం, 6 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనము, రక్షాబంధనం, అఖండ దీపస్థాపన, అంకురారోహణ, అష్టోత్తర కళశాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం అష్టోత్తర నారీకేళాలతో విశేష అలంకరణ, అర్చన, ప్రధాన కలశ స్థాపన చేశారు. సాయంత్రం 6 గంటలకు లలితా సహస్ర నామ పారాయణం, కుంకుమార్చన, నవ హారతి మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జనగామ మధుసూదన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కీర్తి



హోమంలో పాల్గొన్న ఆలయ అధ్యక్షుడు ఎర్మనీ కైలాష్ గంగపుత్ర, శోభారాణి, చంద్రకాంత్



హోమంలో పాల్గొన్న శ్రీనంది చంద్రశేఖర్ రాణి దంపతులు, భక్తులు



ఉత్సవాలను ప్రారంభిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందా

నరేందర్‌ముదిరాజ్, కార్యదర్శులు అనిల్, శ్రీనివాస్, సతీష్, బాబురావు, సుభాష్, భవానీ శంకర్, వేణు, గురునాథ్, హరికృష్ణ, బంటి, సుమన్, సాయి, శివకుమార్, హృతిక్ రాజ్ పాల్గొన్నారు.

కోటమైసమ్మ ఆలయంలో..

గౌలిపురా: కోటమైసమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గణపతి హోమం, కలశ స్థాపన తదితర పూజా కార్యక్రమాలను ఆలయ అధ్యక్షుడు ఎర్మనీ కై లాష్ గంగపుత్ర, శోభారాణి, చంద్రకాంత్ ఘనంగా నిర్వహించారు. అదే విధంగా మహంకాళి మాతేశ్వరి భారతమాత ఆలయంలో క్షీరాభిషేకం, అలంకరణ పూజా కార్యక్రమాలను మధుసూదన్‌గిరి, ఉమామహేశ్వరి దంపతులు నిర్వహించారు. శశిరేఖ, రమేశ్ దంపతుల ఆధ్వర్యంలో గణపతి హోమం నిర్వహించారు. కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి, ఆలే భాస్కర్ రాజ్ ఆధ్వర్యంలో నవరాత్రుల కలశ స్థాపన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యసలహాదారులు జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ పాశం సురేందర్, సుమన్‌కుమార్‌ముదిరాజ్, ఉపాధ్యక్షులు బి.వై.శ్రీకాంత్, కోశాధికారి సాయిబాబా, రాజు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ ఆలయంలో..

నల్ల పోచమ్మ ఆలయంలో శుక్రవారం ఉదయం లక్ష్మీ గణపతి హోమం, నవగ్రహ పూజ, కలశ స్థాపన పూజా కార్యక్రమాలను శ్రీనంది చంద్రశేఖర్ రాణి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆదర్ల మహేశ్, కమిటీ సభ్యులు డొంకి యాదగిరి, జి.పి.సురేశ్ కుమార్, మేరుగు బ్రహ్మనందం, దేవేందర్, రాజు, మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

అక్కన్న మాదన్న ఆలయంలో..

యాకుత్‌పురా: హరిబౌళీ అక్కన్న మాదన్న మహంకాళి 77వ వార్షిక బోనాల ఉత్సవాలను శుక్రవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.నందా ధ్వజారోహణ చేసి ప్రారంభించారు. అనంతరం ఆమెను ఆలయ కమిటీ సభ్యులు పూలు, శాలువాతో సన్మానించారు. కలశ స్థాపన చేసి ఉత్సవాల ప్రత్యేక పూజా కార్యక్రమాలను అర్చకులు వైభవంగా ప్రారంభించారు. ఉదయం 11 గంటలకు నిర్వహించిన అమ్మవారి సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో 500 మంది మహిళలు పాల్గొన్నారు. ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు డి. ప్రభాకర్, ప్రతినిధులు జగన్మోహన్ కపూర్, ఎస్.పి క్రాంతికుమార్, శ్రీనివాస్. వై.నందు కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా మీరాలంమండి అమ్మవారి ఘటస్థాపన ఊరేగింపు

చార్మినార్: బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో అమ్మవారి ఘటస్థాపన సామూహిక ఊరేగింపు వైభవంగా జరిగింది. శుక్రవారం సాయంత్రం ఆలయంలో అమ్మవారి ఘటాన్ని రూపొందించిన అనంతరం భాజా భజంత్రీల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి కోట్లా అలీజాలోని కోట మైసమ్మ అమ్మవారి ఆలయానికి తీసుకువెళ్లారు. అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పోతరాజుల నృత్యాలతో అమ్మవారి ఘటాన్ని దారి పొడవునా ఊరేగిస్తూ మీరాలంమండి ఆలయానికి తరలించారు. ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన ఘటస్థాపన ఊరేగింపు కార్యక్రమానికి మీర్‌చౌక్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఊరేగింపు అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఆలయంలో అమ్మవారి ఘటాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో కాటా రమేష్, ప్యారసాని వెంకటేష్, రాయి కోటి బాబు రాజా, చలువాది శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఘటస్థాపన ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

వాటర్ బోర్డులో పాత బకాయిలు ఇప్పించాలి



ఎంపీ ఆర్.కృష్ణయ్యకు వినతిపత్రం అందజేస్తున్న పోల్కం శ్రీనివాస్

అఫ్జల్‌గంజ్: వాటర్ బోర్డులో కాంట్రాక్టర్ల పాత బకాయిలు ఇప్పించాలని మెట్రో వాటర్‌బోర్డు కాంట్రాక్టర్స్ అసోసియేషన్ జేఏసీ మీడియా ఇన్‌చార్జి పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ బీసీ సంక్షేమ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోల్కం శ్రీనివాస్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వాటర్ బోర్డులో పనిచేసిన కాంట్రాక్టర్ల పాత బకాయిలు రూ.9.50 కోట్లు ఉన్నాయన్నారు. విజిలెన్స్ రిపోర్టు వాటర్‌బోర్డు ఎండీ అశోక్‌రెడ్డికి వచ్చినా ఆయన పాత బకాయిలు ఇవ్వడం లేదన్నారు. విజిలెన్స్ నివేదిక ప్రకారం కాంట్రాక్టర్ల పాత బకాయిలు చెల్లించాలని లేనిచో వాటర్‌బోర్డు ఎండీ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి పాత బకాయిలు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ

గౌలిపురా: బండి సంజయ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం గౌలిపురా ప్రభుత్వ పాఠశాలలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి శివచంద్రగిరి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ముఖ్యఅతిథులుగా బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి హాజరై మాట్లాడారు. యువ మోర్చా ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. వారికి బీజేపీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఆదర్ల మహేశ్, చర్మాణి రూప్‌రాజ్, చంద్రశేఖర్, గౌలీకర్ ధీరజ్‌లాల్, జి.రఘుకాంత్, బీజేపీ గౌలిపురా డివిజన్ అధ్యక్షులు ఇ.సుమన్ కుమార్ ముదిరాజ్, దేవేందర్, నర్సింగ్, రమేశ్ యాదవ్ పాల్గొన్నారు.



వైభవంగా అఖండ శ్రీరామ మహాయజ్ఞం



అఖండ శ్రీరామ మహాయజ్ఞంలో పీఠాధిపతి రాహుల్‌దాస్ బాబా

లంగర్‌హౌస్: రఘుకులనందనుడు..పట్టాభిరాముని మహాయజ్ఞాన్ని కనీవినీ ఎరుగని రీతిలో ప్రారంభించారు. ఈ యజ్ఞానికి లంగర్‌హౌస్ త్రివేణి సంగం ఒడ్డున వెలసిన జానకీ సమేత వీర వెంకట విజయరాఘవస్వామి ఆలయం వేదిక అయ్యింది. పీఠాధిపతి 1008 రాహుల్‌దాస్ బాబా ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన యాగమండపంలో అఖండ శ్రీరామ మహాయజ్ఞాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గురువారం రాత్రి సంగం ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు జరిగాయి. పీఠాధిపతి రాహుల్‌దాస్ బాబా ఆధ్వర్యంలో పూర్వపీఠాధిపతులు, సజీవ సమాధి అయిన మహంత్‌లకు పూజలు నిర్వహించారు. అనంతరం రాహుల్‌దాస్ బాబాకు పాదపూజ నిర్వహించి శిష్యరికం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు.

ఉత్సాహంగా గ్రీన్ డే



గ్రీన్ డేలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

గోల్కొండ: పర్యావరణ పరిరక్షణ సమాజంలోని ప్రతిఒక్కరి బాధ్యత అని మెహిదీపట్నం చైతన్య పాఠశాల మెహిదీపట్నం జోన్ ఏజీఎం కృష్ణ అన్నారు. శుక్రవారం పాఠశాలలో గ్రీన్ డే నిర్వహించారు. గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థి బృందాలు బస్తీల్లో తిరిగి పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.స్వాతి, ఆర్ఐ హరికృష్ణ, కో ఆర్డినేటర్ జనార్దన్, డీన్ మల్లేశ్, ఇన్‌చార్జీలు బాలరాజు, ఆంజనేయులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన సంత్ చేతన సదస్సు



అబిడ్స్: ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం సంత్ చేతన మానవత వాదం సదస్సు ముగిసింది. కేంద్ర హిందీ డైరెక్టర్ సహకారంతో నిర్వహించిన ఈ సదస్సులో పలు రాష్ట్రాల నుంచి హాజరైన ప్రొఫెసర్లు వివిధ అంశాలపైన చర్చలు కొనసాగించారు. ముగింపు కార్యక్రమానికి హాజరైన కళాశాల విద్య సంయుక్త సంచాలకులు ప్రొఫెసర్ డాక్టర్ డీఎస్ఆర్ రాజేందర్ సింగ్ మాట్లాడుతూ..అత్యంత ప్రతిభ కలిగిన పలు రాష్ట్రాల విద్యావేత్తలు పాల్గొన్న ఈ సదస్సుతో జాతీయ సమగ్రత ఎంతో పెంపొందుతుందన్నారు. కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రముఖర్జీ, ఇతర అధ్యాపకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ భాగ్యవతి, కో కన్వీనర్ డాక్టర్ మంజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గీతాంజలి, వివిధ విభాగాధిపతులు డాక్టర్ పావని, బోధనేతర సిబ్బంది, ఇతర వలంటీర్లు పాల్గొన్నారు.

దోమల నివారణపై అవగాహన

అబిడ్స్: పరిశుభ్రత, పచ్చదనంతో దోమలను నివారించవచ్చని జీహెచ్ఎంసీ-14వ సర్కిల్ ఏఎంఓహెచ్ డాక్టర్ వెంకటరమణ పేర్కొన్నారు. శుక్రవారం అబిడ్స్, గన్‌ఫౌండ్రీ, గోషామహల్, అఫ్జల్‌గంజ్, జాంబాగ్‌లోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు దోమల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ..విద్యార్థులు పాఠశాలలతో పాటు తమ ఇంటి పరిసరాల్లో కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. 14వ సర్కిల్ పరిధిలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు తమ ఎస్ఎఫ్ఏలు అన్ని బస్తీలు, కాలనీలు మురికివాడల్లో పర్యటించి ఇంటింటా దోమల నివారణపై అవగాహన కల్పిస్తున్నారన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గోల్కొండ మహంకాళికి పట్టువస్త్రాల సమర్పణ



పట్టువస్త్రాలు, ఒడి బియ్యం, బోనం సమర్పిస్తున్న జోగిని శ్యామల, వాణిశ్రీ తదితరులు

గోల్కొండ: ఎల్లమ్మ తల్లి కటాక్షంతో తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని జోగిని శ్యామల అన్నారు. శుక్రవారం ఆమె గోల్కొండ మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఒడి బియ్యం, బోనం కుండలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ఆడపడుచుల ఆరాధ్య దైవం అయిన ఎల్లమ్మ తల్లికి పూజలు నిర్వహించి ఆమెను ప్రసన్నం చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది వాణిశ్రీ, వీరబ్రహ్మేంద్ర స్వామి విశ్వకర్మ సేవా సమితి అధ్యక్షుడు బి.శ్రీకాంత్‌చారి, మహంకాళి ఆలయ పూజారి సురేష్‌చారి, శివాచారి సంజు, యాదగిరి తదితరులున్నారు.

జింక మాంసం విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్ట్



గోల్కొండ: జింక తల, కొమ్ములు, మాంసం కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తులను టోలిచౌకీ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ ఎల్.రమేష్ నాయక్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఎండి లైన్స్‌కు చెందిన మహ్మద్ సిరాజ్, మహ్మద్ వసీమ్‌లు జింక మాంసాన్ని విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో మహ్మద్ సిరాజ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి జింక తల మాంసం, కొమ్ములు స్వాధీనం చేసుకుని అతడితో పాటు మహ్మద్ వసీమ్‌ను అదుపులోకి తీసుకున్నారు. కాగా తాను జింక తలను పాత నగరంలోని చౌక్ వద్ద ఓ వ్యక్తి నుంచి కొనుగోలు చేసినట్లు నిందితుడు మహ్మద్ సిరాజ్ తెలిపారు. తలను తన స్నేహితుడు మహ్మద్ వసీంతో కలిసి ఎండీలైన్స్‌లోని ఓ మాంసం దుకాణంలో ముక్కలు ముక్కలుగా చేసి కొమ్ములను వేరు చేశాడన్నారు. స్వాధీనం చేసుకున్న జింక మాంసం, కొమ్ములను డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారికి అప్పగించామన్నారు.

ఈ-పెట్టీ కేసులో నలుగురికి జైలు

జియాగూడ: ఈ-పెట్టీ కేసులో శుక్రవారం నలుగురికి జరిమానాతో పాటు 10 రోజుల జైలు శిక్ష పడినట్లు గుడిమల్కాపూర్ ఎస్‌హెచ్ఓ రాజు తెలిపారు. గుడిమల్కాపూర్‌కు చెందిన ఎ.యాదగిరి (25), వెంకటేష్ (26), ఆకాష్(24), రాజశేఖర్(20) ప్రైవేట్ జాబ్ చేస్తున్నారు. వీరు ఈ నెల 9న సీడ్ఓ ఫంక్షన్ వెర్టికల్ కేసులో అదుపులోకి తీసుకోగా నాంపల్లి 4వ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఇన్‌చార్జి ఎస్. సత్యనారాయణ తీర్పునిచ్చారు. ఒకొక్కరికి రూ.50 వేల జరిమానాతో పాటు 10 రోజుల పాటు జైలు శిక్ష విధించారని పోలీసులు తెలిపారు.